Regd. No.
H. NL. 88
సంపుటి: 56
సంచిక: 20

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

17-5-88
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

## తాత్కాలికంగా గండం తప్పినా....

# మహేంద్రనాథ్ మంత్రిత్వానికి ముప్పు!



మా హైదరాబాదు విలేఖరి

అటవీ స్మగ్లర్‌ను రక్షించబోయి అభాసుపాలైన రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్‌పై చర్య తీసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్న ముఖ్యమంత్రి తన పరువును, ప్రభుత్వం పరువును కాపాడుకోడానికి ఆ ప్రయత్నాన్ని వాయిదా వేసుకున్న సంఘటన రాజకీయ వర్గాలలో ఇటీవల తీవ్ర సంచలనం కలిగించింది. నీతి నిజాయితీ గల వారితో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ధర్మ పరిపాలన చేస్తానని హోరెత్తి ఉపన్యాసాలు చేసిన ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు శ్రీ మహేంద్రనాథ్‌పై చర్యతీసుకోవడం పెద్ద పరీక్షగా పరిణమించిందని రాజకీయ వర్గాలలో చెప్పుకుంటున్నారు. ఆర్థికమంత్రి ఎవరూ పైకితీయలేనంతగా ఊబిలో ఇరుక్కుని పోయారని తెలుస్తున్నది. మహేంద్రనాథ్‌ను రక్షకుడు మున్న సంఘటన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

అచ్చంపేట అడవులనుంచి అక్రమంగా నాలుగు లారీల టేకు కలపను వరికి దొంగ రవాణాకు ప్రయత్నించిన లింగాల గ్రామస్తుడు తిరుపతయ్యను పోలీసుల బారినుంచి రక్షించడానికి ఆర్థిక మంత్రి ప్రయత్నిస్తున్న ఉదంతాన్ని ఈ నెల 10, 11 తేదీలలో రెండు దిన పత్రికలు బయటపెట్టాయి. లింగాల గ్రామం మంత్రి నియోజకవర్గమైన అచ్చంపేటలో ఉంది. తిరుపతయ్య తన ఇంట్లో కలపను అక్రమంగా వుంచాడని అచ్చంపేట సమితి అధ్యక్షుడు శ్రీరాం గత నెల 30వ తేదీన లింగాల ఫారెస్టు రేంజర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన సిబ్బందితో వెళ్ళి తిరుపతయ్య ఇంటిని చుట్టుముట్టారు. అయితే తిరుపతయ్య గూండాల తోడ్పాటుతో ఫారెస్టు సిబ్బందిని తుక్కుతుక్కుగా కొట్టించి కలపను అక్కడినుంచి తరలించి గ్రామంలోని వివిధ ప్రాంతాలలో దాచి వుంచాడు. ఫారెస్టు సిబ్బందిని కొట్టించడమే గాక తనపై ఫిర్యాదుచేసిన సమితి అధ్యక్షుడి ఇంటిపైనకూడా తిరుపతయ్య దాడి చేయించగా శ్రీరాం తప్పించుకున్నప్పటికి కత్తి దెబ్బలతో ఆయన భార్య స్వల్పంగా గాయపడింది. ఫారెస్టు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్. పి. ఈ నెల 2వ తేదీన లింగాల గ్రామానికి వెళ్ళి తిరుపతయ్యను అరెస్టు చేయడానికి ప్రయత్నించగా అతను తప్పించుకున్నాడు; గ్రామంలో వివిధ ప్రాంతాలలో దాచిన కలపను ఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లింగాలనుంచి తిరిగివస్తూ దారిలోవున్న నాగర్‌కర్నూలుకు మంత్రి మహేంద్రనాథ్ వచ్చారని తెలుసుకొని మర్యాద పూర్వకంగా కలుసుకోడానికి వెళ్ళగా తిరుపతయ్య ఆస్తిపరుడు అతనెందుకు స్మగ్లింగ్ చేస్తాడని మంత్రి ఎస్. పి. తో అనగా స్మగ్లింగ్ చేయడమే గాక, ప్రభుత్వ సిబ్బందిని కొట్టించినందుకు తిరుపతయ్యమీద చర్య తప్పదని ఆయన మహేంద్రనాథ్‌కు స్పష్టంచేశారట. ఆ సమయంలో తిరుపతయ్య మంత్రి ఇంట్లోనే ఉన్నారని, మంత్రి ఇంట్లోనుంచి బయటకు రాగానే తిరుపతయ్యను పోలీసులు అరెస్టుచేశారని పత్రికలు రాశాయి. దీనిపై మంత్రి ఆగ్రహించి ఎస్. పి. పై అనేక

—కొరవ 12వ పేజీలో



తెలుగు కళామతల్లి సిగలో
సౌరభాలు వెదజల్లే కళాసింధువు
తెలుగు కళాకారులకెల్ల
అత్యంత ఆప్తుడైన కళాబంధువు

శ్రీ టిక్కవరపు సుబ్బరామ రెడ్డి

కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడుగా
నియమితుడైన సందర్భంలో
ఆయనకు నా కళాంజలులు సమర్పిస్తున్నాను

ఆర్. సుధాకర రెడ్డి
నెల్లూరు.

# పాల డబ్బు లక్షల్లో స్వాహా?

విస్మరించే పాగానదనే వారిది విజ
మైతే, వెంకటగిరి పాల శీతలీకరణ
కేంద్రంలో ఎవ్వరూ వర్యాగా లేరనే
అనుకోవాలి. ఎందుకంటే మాత్రం ఈ
ఆరోపణ నక్క దూరమైనదని విశ్వ-
సనీయంగా చెప్తున్నారు. అసలు సంగతికి -
వెంకటగిరి పాల శీతలీకరణ కేంద్ర
ములో పలు అవకతవకలు జరుగుతు
న్నాయని ఆ కేంద్రం ఉద్యోగుల సంఘం
నాయకులే ఉన్నతాధికారులకు ఫిర్యాదు
చేశారట. దాంపై వరంగల్ జిల్లా క్రింద
హైదరాబాదు నుంచి వచ్చిన విజిలెన్స్
అధికారులు వెంకటగిరికి వచ్చి, రెండు
రోజులపాటు సమగ్రంగా దర్యాప్తు చేసి
వెళ్ళారట. అయితే ఈ దర్యాప్తులో
లోటుపాట్లు ఏవైనా వెలికివచ్చాయా, లేదా
అన్న విషయం తెలియరాలేదు.

వీరి ఆరోపణలలో ప్రధానమైనది-
గ్రామాలనుంచి సేకరించే పాలకు సక్ర
మంగా లెక్కవక్కలు చూపడంలేదనేది!
కానీ కొన్ని కేంద్రాలనుంచి వాస్తవంగా
సేకరించే పాలకు రెట్టింపుగా, మూడింత
లుగా కూడా లెక్కచూపి జీతం పేరుతో,
సహకారంతో నిధుల దుర్వినియోగం
చేస్తున్నారనేది ముఖ్యమైంది. ఈ అక్రమ
వ్యవహారంతో కొందరు సిబ్బందికేకాక,
స్థానిక బ్రాంచి మేనేజర్‌కుకూడా సంబం
ధం వుందన్నదివీరి ఆరోపణ. ఇందుకు
సంబంధించి పలురికార్డుల సాక్ష్యంకూడా
విజిలెన్సుకు సమర్పించి వట్లున్నారు.

ఈ ఆరోపణ నిజమైతే, ఈ కేంద్ర
ములో స్వాహా మొత్తం చాలా పెద్దదిగానే
వుండాలి; లక్షలలోనే వుంటాలి.

చెడిపోపాలు మంచివిగా చూపడం,
లారీల పాలనేకరణలో గోవింగ్‌లలో
కూడా పాలు వచ్చినట్లు లెక్కచూపడం
వంటి అక్రమ పనులు జరుగుతు
న్నట్లు కూడా సందేహం వ్యక్తమౌతున్నా గ
ఇదిట్లావుంటే పాలకేంద్రం పెరి
ఫోరాలు బ్రాంచి మేనేజరు శ్రీ పి.హెచ్.
వెంకటరామయ్య తన ఇంట్లో పెట్టు
కున్నారట. ఇది అధికారులు కూడా
అంగీకరిస్తున్న ఆరోపణ. కేంద్రానికి

—కొనసాగింపు 8 వ పేజీలో

## జిల్లా వార్తలు

### షష్టిపూర్తి నవ వధూవరులు



కుడినుంచి: షష్టిపూర్తి నవ వధూవరులు 'ఆంధ్రజ్యోతి' జిల్లా విలేఖరి జి. వి. రమణయ్య, ఆయన సతీమణి ఎడమవైపు-నుండగా మెమెంటోతో రమణయ్యను సత్కరిస్తున్న రాష్ట్ర వర్కింగు జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేంద్రబాబు; 'పర్సు' సమర్పిస్తున్న 'జ్యోతిచిత్ర' సంపాదకుడు తుర్లపాటి కుటుంబరావు.

# "మోసంగురూ!" అంటున్నాయా కండ్లేరు రిజర్వాయరు కట్టలు?

మద్రాసు మంచినీటి పథకానికి, అంటే తెలుగుగంగ పథకానికి కీలక మైన దశలగిన కండ్లేరు రిజర్వాయరు నిర్మాణం "మోసం గురూ!" అన్నట్లుగా వున్నదని ఒకతన్నారు. ఆ అన్న మనిషి అనవసరంగా ఆరోపణలు చేసేవాడు కాదు, నిందించేవాడు కాదు; అసలు పత్రికలవారికి చెప్పేవాడుకూడా కాదు! అటువంటి మౌనముద్రాలంకారుడు కండ్లేరు రిజర్వాయరు నిర్మాణంపట్ల తీవ్రమైన అసంతృప్తిని, ఆవేశాన్ని వెలిబుచ్చారంటే అందులో వాస్తవం కొంత వుండి తీరాలని నమ్మవచ్చు. అంతే కాదు అతను వన్నాడు గదా! శ్రీ మాగ శివరామ కృష్ణయ్యగారి చిత్తానికి నమ్మలేని వదలి పెట్టాడు పీకులు పల్లించే ముఖ్యమంత్రి రామారావు. మాఅల్లరిష్టం ఎట్లా వుంటో గదాఅన్నాడాయన.

పెద్దపెద్ద రిజర్వాయర్లకేకాదు, చిన్న చిన్న చెరువులకు కట్టలు నిర్మించేటప్పుడు ఆ కట్టలను గట్టిపరచుకుంటూ నిర్మించాలి. ఇంత ముఖ్యమైన, ఇంత పెద్దదైన, ఇంత పొడవైనదైన కండ్లేరు రిజర్వాయరు కట్టలు నిర్మిస్తుంటే పూతకే మట్టిపోసి లేవనం తప్ప, కన్సాలిడేషన్ లేనేలేదట. అంటే దొంతరలు మట్టి పోయడంతప్ప దాన్ని గట్టి పరచడం జరగడంలేదని చూసినవారు చెప్తున్నారు. ఈ రిజర్వాయరు కట్ట నిడివి మొత్తం పది కిలోమీటర్లట; దాన్ని ఒకటిగానే, అతుకులు లేకుండా కన్సాలిడేట్ చేస్తూ నిర్మిస్తే గట్టిగా వుంటుందికాని; దాన్ని నూరుముక్కలు కాకొల చేశారట; ఆ విధంగా అయితే నూర్గురు కంట్రాక్టర్లను సంతృప్తి పరచవచ్చు; అధికశ్య అధికం పంచుకోవాలగదా! ఇట్లా ముక్కలు చేయడంవల్ల ఆ అతుకులు ఎట్లా కలుస్తాయి? కట్ట ఎట్లా గట్టిగా వుంటుంది? అని విషయజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. ఈ రిజర్వాయరు నిర్మాణం ఇదే విధంగా అసందరగా జరిగితే రిజర్వాయరులోనికి నీరు వచ్చినపుడు కట్ట ఎక్కడికక్కడ తెగి ఘోరమైన ప్రమాదానికి అస్కారం వుంటుందేమోనని భయసందేహాలు వెలిబుచ్చుతున్నారు.

సోమశిల ప్రాజెక్టు స్పిల్‌వే నిర్మాణ సమయంలో గ్రౌటింగులోనో ఏమో చిన్న పగులు కనపించినప్పుడు ఆ డ్యాం గోవిందకొట్టే, బ్రహ్మంగారు చెప్పినట్లు నెల్లూరు నేలచదరమవుతుందని వేదిక లెక్కన ఘనవ్యాపాలలో పూదకపెట్టిన పత్రికా శ్రేయోభిలాషులు కండ్లేరు రిజర్వాయరు విషయంలో కయ్‌కయ్ మనడం లేదేమని పలువురు ప్రశ్నిస్తున్నారు; ఏమైనా సాంకేతిక నిపుణులగల అనధికారుల బృందం ఒకటి ఈ రిజర్వాయరు నిర్మాణాన్ని పరిశీలించి వాస్తవాలను వెల్లడిస్తే బాగుంటుందనిపిస్తుంది. అనధికార్ల

—కొనసాగింపు 10 వ పేజీలో


మానస ఎడ్యుకేషనల్ సొసైటి (Regd.) వారిచే

## మానస ఇంగ్లీషుమీడియం స్కూల్

నూతన ప్రారంభం

అడ్మిషన్లు : 15-5-85 — క్లాసులు : 22-5-85

L. K. G. నుంచి VII స్టాండర్డ్ వరకు ఇంగ్లీషు మీడియం స్కూల్, మరియు ఉదయం, సాయంత్రం 1 నుండి 10వ తరగతి వరకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.

టీచర్లు కావలయును

డిగ్రీ అర్హతగల్గి Mathematics, Physical Science, మరియు Biology Subjects చెప్పేందుకు అనుభవముకల్గిన టీచర్లు కావలయును సంప్రదింపులకు మానస ఎడ్యుకేషనల్ సొసైటి, 22/6, బాలాజీనగరు కు దరఖాస్తులు 22-5-85 లోగా పంపించాలి.

—మానస ఎడ్యుకేషనల్ సొసైటి (Regd.)
బాలాజీనగర్, నెల్లూరు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్

( ఇంగ్లీషు మీడియం )

20-20 బాలాజీనగర్ - మెయిన్‌రోడ్ - నెల్లూరు-2

ప్రస్తుతము L K G నుండి 7 వ తరగతి వరకు

ప్రవేశములు జరుగుచున్నవి. హాస్టలు వసతి కలదు

ఆసక్తిగలవారలకు తమిళ, సంస్కృతభాషలు బోధింపబడును.

వివరములకు- ఆర్ సీతారామయ్య బి. ఎ. బి. ఇడి.
(రిటైర్డ్ హెడ్‌మాస్టర్) కరెస్పాండెంట్



At Last a TV–
You are Waiting
for Years.

## SEARS A SYMBOL OF EXCELLENCE

ARRIVED HERE TO PRESENT YOU A WORLD OF COLOUR

SEARS ELCOT COLOUR TV

( Fully Imported and Remote Control )

Service also Provided in Nellore Town by Factory Engineers.

SAINATHAN & CO.,
TRUNK ROAD — NELLORE
Phone : 5078.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రామాభివృద్ధి సహకార సమాఖ్య

## నోటీసు


నెం. 1236/బి/84 15-5-85

నెల్లూరు డైరీ, నెల్లూరు వారిచే సరఫరా చేయబడు పాలు మరియు పాల ఉత్పత్తులు కమీషన్ ఏజన్సీ పద్ధతిపై నిర్ణీత ప్రదేశములలో అమ్ముటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉత్సాహవంతులు ఆకర్షణీయమైన కమీషన్ పొందవచ్చును. కావున దరఖాస్తులు చేయువారు 25-5-85 లోపు తమ దరఖాస్తులు డెప్యూటీ డైరెక్టరు, నెల్లూరు మిల్క్ షెడ్; సుబేదారుపేట నెల్లూరు వారికి పంపవలెను. నిబంధనలు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

-డెప్యూటీ డైరెక్టర్

Better living starts with

ALLWYN



Welcome to the growing Allwyn Family

SALES & SERVICE

BABU ELECTRONICS

KAPU STREET – NELLORE

Phones : 4212 – 5078

# నెల్లూరు ముచ్చట్లు

## విమర్శకుడు

### స్టేట్ బ్యాంకు బురిడీలు

నెల్లూరు స్టేట్ బ్యాంకులో రెండు పురానా మోసాలు బయటపడ్డాయి. టౌన్ బ్రాంచిలో క్యాషియర్‌గా వున్న ఒంగోలు హరి అనే ఉద్యోగి సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ల నుంచి ఫోర్జరీ సంతకాలతో 22 వేల రూపాయలు దిగమింగాడట. దాదాపు ఆరు నెలల నుంచి జరుగుతున్న ఈ స్వాహాకార్యక్రమం ఇప్పుడు బయట పడింది. వెంటనే ఆ ఉద్యోగిని సస్పెండ్ చేశారు.

ఇది సిబ్బంది బ్యాంకుకు వేసిన టోపీ అయితే, వాసి భాస్కరరాజు అనే మూలపేట నివాసి ఒకరు దొంగ డ్రాఫ్టుతో 70 వేల రూపాయలకు బ్యాంకుకు బురిడీ కొట్టాడు. ఇతను కడప జిల్లా దువ్వూరు బ్రాంచి నుంచి డ్రాఫ్టు పుస్తకం ఒకటి తస్కరించాడు. అందులో ఒక డ్రాఫ్టు తీసుకొని ఫోర్జరీ చేసి, నెల్లూరు యూనియన్ బ్యాంకు ద్వారా ఏప్రిల్ 16 తేదీ 63 500 రూపాయలకు డ్రాఫ్టు పంపాడట. నెల్లూరు స్టేట్ బ్యాంకి దాన్ని జమ చేసింది. తిరిగి మే 14 తేదిన మరో 80 వేల రూపాయల ఫోర్జరీ డ్రాఫ్టు అదే బ్యాంకు ద్వారా వంపాడట. అప్పటికే కలవరపడుతున్న సిబ్బంది దాన్ని పసిగట్టి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెళ్లే సరికి భాస్కరరాజు పరారైనాడట.

### మునిసిపాలిటీలో మరొక కుంభకోణం

నెల్లూరు మునిసిపాలిటీ కుంభకోణాలకు పుట్టిల్లుగా వుంటున్నది. గతవారం టెండర్లలో గోల్మాల్ ఒకటి బయట పడింది. అందుకు కారకుడైన సుబ్బరాయుడు అనే డ్రాఫ్ట్స్‌మెన్‌ను సస్పెండ్ చేశారట.

ఇప్పుడింకొక కుంభకోణం; కిసాన్ నగర్‌లో ఒక రోడ్డు పని చేసే విషయంలో కాంట్రాక్టరు, సూపర్‌వైజరు కలిసి పనిచేయకుండానే బిల్లు డ్రా చేసుకున్నారట. లక్ష రూపాయల వర్క్ అట అది; ఐదువేల విలువైన పని కూడా జరగలేదట. ఇంకొక కాంట్రాక్టర్ దీన్ని బయటపెట్టాడు. కలెక్టర్ దృష్టికి కూడా పోయినట్లుంది.

అయితే అధికారులు దీన్ని మాఫీ చేయడానికి యత్నిస్తున్నారట.

మునిసిపాలిటీలో అవినీతి పనులు ఇన్నేజరుగుతున్నాయని గగ్గోలుగా వుంది. కమీషనరుగారు చక్కదిద్దకుంటే సంస్థ పరువు బజారుపాలౌతుంది.

### మరణాలు

దొడ్ల కుటుంబ ముఖ్యుల్లో ఒకరైన శ్రీ దొడ్ల వెంకటనరసారెడ్డి (84) గత 27 తేదీ బెంగుళూరులో కుమారుని ఇంట దివంగతుడైనాడు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

ఆతను నెలరోజులక్రితం మద్రాసు అపోలోలో బైపాస్ ఆపరేషన్ చేయించుకున్నారట. బెంగుళూరులో విశ్రాంతి తీసుకుంటూ అకస్మాత్తుగా మరణించినట్లున్నారు.

నరసారెడ్డిగారి కుటుంబానికి మా సానుభూతి.

○ ○ ○

కోట సారంగం బాలకృష్ణయ్యగారి అల్లుడు, సాదాయి శ్రీమంతుడు కావాలి రాధాకృష్ణయ్య (45) 13 తేది కోట నుండి ఇద్దంకి కారులో పోతూ కోవిల గుంట సమీపంలో లారీ గుద్ది దుర్మరణం పాలైనాడు. అతనితోటి గుడివాడ వాసి శ్రీకాకుళం బ్రహ్మయ్య(62) కూడా మరణించాడు.

### నీటిమట్టం

17 తేది—

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 11.8 అ. |
| పర్వేపల్లి ,, | 2.5 అ. |
| నెల్లూరు చెరువు | 11.15 అ. |

## నెల్లూరులో స్థలము

అమ్మబడును. లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో రెండు వైపుల (తూర్పు, ఉత్తరం) రోడ్డుగల 46 అంకణముల ప్లాట్ అమ్మబడును. వివరాలకు ఫోన్ 3797

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముత్తుకూరు.

## వేలం నోటీసు


ఇందువలన యావన్మందికి తెలియజేయడమేమనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తుకూరు బ్రాంచిలో ఈ క్రింద కనపరచిన అకౌంటు నంబరుగల బంగారు నగలపై ఖాతాదారులు అప్పు తీసుకొని కాలపరిమితి మీరినందున వారు నోటీసులు పంపినను ఇప్పటివరకు బాకీలు కట్టలేదు. పై ఖాతాదారులు ఆ అప్పులను 22-5-85 తేది లోపల చెల్లించనియెడల పైవారిచే తాకట్టుయుంచిన నగలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తుకూరు బ్రాంచి ఆవరణములో 25-5-85 మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పూర్తి బాకీ వసూలు కానిచో మిగతా బాకీని వారు వ్రాసియిచ్చిన ప్రామిసరీనోటును కోర్టులో దాఖలు చేసి కొరవ బాకీ జమా చేయబడును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| Agl. 7/308, | 7/279, | 7/321, | 7/374, | 7/375 | |
| 7/415, | 7/419ఎ, | 7/421, | 7/428, | 7/432, | 7/438 |
| 7/440, | 7/445, | 7/448, | 7/450, | 7/465, | 7/477 |
| 7/478, | 7/479, | 7/499, | 7/507, | 7/518, | 7/520 |
| 7/531, | 7/535, | 7/544, | 7/564; | 7/582 | 7/622 |
| 7/671, | 7/687, | 7/700, | 7/714, | 7/800 | 7/806 |
| 7/820 | 7/844, | 7/849, | 7/862, | 7/867, | 7/872 |
| 7/895, | 7/913, | 8/4, | 8/52, | 8/58, | 8/78 |
| 7/476, | P 7/374 | P7/412, | P7/14 | P7/324 | |

– వేలం షరతులు –

1) వేలములో పాల్గొనదలంచినవారు రు. 500/- ధరావత్తు చెల్లించవలెను
2) పైనుదహరించబడిన లోను నెంబర్ల ప్రకారము ఒక్కొక్క లోను లోని వస్తువులు ఒకటిగా వేలము వేయబడును.
3) వేలంలోని వస్తుశీలము పాట హెచ్చుగా పాడినవారికి ఇవ్వబడును. అట్లు పాడినవారు పైకము తక్షణమే చెల్లించవలయును, అట్లు చెల్లించని యెడల ధరావత్తు మొత్తము జమ చేయకుండా యుంచుటకు బ్యాంకువారికి అధికారము గలదు.
4) ఏ కారణములకైనను, బ్యాంకువారికి రావలసిన కనీసపుధర రాని యెడల సదరు వస్తువులను వేలం వేయకుండా నిలుపుటకు బ్యాంకు వారికి అధికారము గలదు.
5) వేలం తేదీని అవసరమైన యెడల వాయిదా వేయబడును. లేదా వేలం మధ్యలో నిలుపుటకు బ్యాంకువారికి అధికారము కలదు.
6) ఈ వేలం విషయములో తుది నిర్ణయం బ్రాంచి మేనేజరు వారిదే.
7) వేలం వేయబడు వస్తువుల వివరములు బ్యాంకు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ముత్తుకూరు.



హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

# వల్లపరెడ్లతో సర్దుబాటు అవసరం ఆనంవారికి ఎందుకు కలిగింది?

జిల్లా రాజకీయాల్లో చిత్రవిచిత్రమైన ...ర్పులు సంభవిస్తున్నాయి. ఇటు అధి... పార్టీయైన తెలుగుదేశం విలువగా... ంగా. ప్రత్యర్థిగా చీలిపోతే; నమై ...ంగాన్వున్న కాంగ్రెస్‌లో మళ్లీ చిచ్చు ...పే ప్రయత్నం ప్రారంభమైంది.

...శత్రువులు మిత్రులైనారు; మిత్రు... ...వులైనారు. తెలుగుదేశం ...మాతన పరిణామాన్ని ఈ విధంగా ...మాటలో చెప్పుకోవచ్చునేమోనని ...ంది. ఆనం. వల్లపరెడ్లు తెలుగు ...ంలో చిన్న మొన్నటివరకు శత్రు ...మూలకు చెందినవారు. ఈ ఇంటి ...కొకి ల ఇంటిమీద, అ ఇంటిమీద ... ఈ ఇంటిమీద వాలేదిలాదు; ఇద్దరి ...ఛ్య పచ్చిగడ్డివేస్తే భగ్గున మండేది; ...ఖ్యమంత్రి కయ్యాదాశిఖ్యా పీఠం కటా... ...కు పోటీపడేవారు; ఆయనతోటి సాహ... ...రింభకాలికి అతాటపడేవారు: ఒకరి ...లో ఒకరు, ఒకరి కార్యక్రమంలో ...రారు పాల్గొనేవారుకారు అటువంటి ...ఒకటిగా పథల్లో దర్శనమిస్తూ, ...వ్యరం ప్రాత్రం పర్వాన్ని ఆయ్యాలి ...సిస్తూ పరస్పరం స్నేహితులై ప్రజ... విస్మయం కల్గిస్తున్నారంటే కొత్త ...వ్వేగదా!

...ట్లనే ఆనంవాళ్ళు- గంగాధరం ...వ్వుడు గాఢమైన మిత్రులు. "ఇరవ... ...యంలో ముక్కవెల్లెం" అని ఒక ...మాటి సామెత. అంటే వారి స్నేహ... ...ంధం అంత అవరిమితంగా వుండిం... ...మాట. ఆనాడు గంగాధరం అనే ...స్తి మొట్టమొదటగా నెల్లూరుకు తీసు... ...వచ్చి స్థానికసంస్థలనియోజకవర్గం ...ంచి కౌన్సిల్‌కు పోటీచేయించాలని ...రయించేసింది. వరిసేశ పెట్టింది ...టి కాంగ్రెస్ మంత్రిగా శ్రీనివాసులు... ...అటువంటి గంగాధరం ఈనాడు ...ం, వల్లపరెడ్లు ఆరుగానికి నిహితుడుగా ...బ్లులేదు; వల్లపరెడ్ల వంగతి ఏమో... ...అనంవారికి మాత్రం విరోధిక్రిందనే లెక్క. అందువల్లనే శత్రువులు మిత్రులు, మిత్రులు శత్రువులు అయినా కదా!

రెవిన్యూమంత్రి శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి గతవారంలో నాలుగైదు రోజులపాటు జిల్లాలో పర్యటించారు. కావలపర్యాలు శ్రీ అనంరామనారాయణరెడ్డి తన నియోజకవర్గమైన రాపూరులో మంత్రికోటి పర్యటించడంలో ఆశ్చర్యం లేదు. కాని కోవూరు పర్యటనలో ఆయన

## మా రాజకీయ పరిశీలకుడు

పాల్గొనవలసిన అవసరం ఏమి కలిగింది? మంత్రికోటి తిరిగిరే బో, శ్రీనివాసులు రెడ్డి అకాశానికెత్తి పొగడవలసిన అగత్యం ఏమి కలిగింది? అనం వాళ్ళు వల్లపరెడ్లతో సర్దుకున్నారనడానికి ఇంతకంటె ఆధారం యేమీ అవసరం లేదు. రాజకీయాలలో పాతవు మరచిపోయి, అభిమానాన్ని చంపుకొని ఈ విధంగా చేతులు కలుపుకోవలసిన అవసరాలు కలుగుతుంటాయి. రాజకీయాలలో అనం, వల్లపరెడ్డి కలయిక వంటివి కొత్తకాదు, వింత విడ్డూరమైనది కాదు; నైతిక ప్రమాణాలు మంటకలిసిపోయిన ఈ రోజుల్లో ఇటువంటి సంఘటనలు, తప్పిదాలు వర్యసాధారణం!

ఈ కలయిక వరవ్పరావడంతో జరిగింపా, లేక అనంవారే అవసరం కొద్దీ వల్లపరెడివారికి దాసోహమయ్యారా? పూహించుకోవడం తప్పితే, అంతరంగిక విషయాలు తెలియవు. శ్రీనివాసులురెడ్డి బలమైన రెవిన్యూశాఖ మంత్రిగా వున్నారు; పుంగ్గుడు కావలపర్యాలు, ఇద్దరు ఎం.పి.లు, జి.ప. నగైరా మంది మార్బలం కలిగినవారు అనంవాళ్ళకు రామనారాయణరెడ్డి కావలపర్యాలు ప్రస్తుతం మరే తోడువీడ వుండేవారు లేరు. పైగా ఎంత భయభక్తులతో, వినేయతతో, అడుగులకు మడుగులొత్తుతూ వనిచేసినా ముఖ్యమంత్రి దయకు పాత్రులు కాలేకపోయారు. రాజకీయాలలో, అందునా తెలుగుదేశంలో తమ అస్తిత్వమే ప్రశ్నార్థకమైపోయింది. అనంరామనారాయణరెడ్డి తన నియోజకవర్గంలో ప్రతికూల పరిస్థితులను ఏర్పరిచింది. పహజాత వస్తులు, ఆత్మీయ మండలి ఎన్నికల రాబోతున్నాయి. వ్యంతబలం లేకుండా, అధికార అండ లేకుండా రాజకీయంగా మనగలగడం దుస్తరమైపోయింది. ఇటువంటి దృడాలి పాలిత్యం ఏర్పడబట్టే భవిష్యత్తుకోసం గతాన్ని దిగమ్రింగి అనంవాళ్ళు వల్లపరెడ్డితో వర్యాజీకొచ్చివుండాలి. జిల్లాకు దిగుమతి చేయబడిన గంగాధరంగారి నాయకత్వం వల్లపరెడ్డివారికి అనంవారి స్నేహహస్తపు అవసరాన్ని కల్గించి వుండవచ్చునేమో!

అనంవాళ్ళు అనంవాళ్ళు అని మూకుమ్మడిగా అంటున్నాము. వాళ్ళలో ఐక్యత వుందా? తండ్రిగారు రిటైరైనట్లే; సోదరులిద్దరు ఒకే మాటమీద వుండవచ్చు; ఆత్తవత్సలరెడ్డిగారి భవిష్యత్ వైఖరి ఇప్పుడే చెప్పగలిగిన స్థితిలో ఎవరైనా వున్నారేమో కాని, ఈ రాజకీయ పరిశీలకుడు మాత్రం లేదు! అనం సంజీవరెడ్డిగారు మళ్ళీ కాంగ్రెస్ జెండా చేబూనుతున్నారని మీకు వుంటూనే వుండాలి; అప్పటికి వీళ్లు ఎన్ని ముక్కలు-మూడా, నాలుగా? అనవతమైనపుడు అందరూ ఒకే ముక్కగదా అంటారు; ఆ మాట మీకు అనేవనైతే అనండి; మేమంటే సంజీవరెడ్డిగారికి కోపం వస్తుంది. రాజకీయాల్లో మార్పులు అవసరం కావచ్చు. కాని ఈ మార్పులు అవకాశవాదులుగా అనంవారి పరువుకబడినే కాదు, ప్రతిష్ఠను కూడా జిల్లాలో దెబ్బతీశాయి!

— —


పొడ్డెపాలెం గ్రామపంచాయతి

## టెండరు ప్రకటన

ఇందుకూరుపేట తా॥ పొట్టేపాలెం గ్రామపంచాయతీకి ఈ దిగువ పదహరించిన వస్తువులు సరఫరా చేయుటకు ఆథరైజు డీలర్లనుండి ఈ క్రింది వంతకము చేసిన వారిచే 27-5-85 తేది సా. 3 గం. వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సా. 4 గం.కు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును.

వస్తువుల వివరం: 1) 85-86 సం. వరకు వీధి విద్యుద్దీపములు 12 క్రొత్త ట్యూబులైట్ సెట్స్ (చోకులు, స్టార్టర్లు హోల్డర్లు, ఫిక్సర్లతోసహా). 2) 75 ట్యూబ్ బల్బులు. 3) 100 స్కూలు బల్బులు. 4) చోకులు 50. 5) 75 స్టార్టర్లు సరఫరా చేయవలెను.

టెండరు ధరావత్తు రు. 50-00.

–కె. సురేష్‌రెడ్డి సర్పంచ్

## మిట్సుబిషి పవర్ టిల్లర్ అమ్మబడును

మంచి రన్నింగ్ కండిషన్‌లో నున్న మిట్సుబిషి పవర్ టిల్లర్ కేజ్‌వీల్స్, కల్టివేటర్లతో సహా అమ్మబడును.

వివరములకు :

| | |
|---|---|
| ఎల్. శ్రీనివాసులురెడ్డి | వివేకానంద ఖాదీ భవన్ |
| C/o. SRMT, పొగతోట | 14/106 ఆనంవారి వీధి |
| నెల్లూరు. ఫోన్: 4931 | నెల్లూరు. |

Phone: 4125

నెల్లూరు పట్టణములోని వివిధ ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో LKG నుండి X Class వరకు చదివే పిల్లలకోసరం మా వ్యక్తిగత పర్యవేక్షణలో మా సంపూర్ణ నైతిక బాధ్యతతో నడుపబడుతున్న సంస్థ


# హాస్టల్ జ్యోత్స్న

24-18 .6/30 సుజాతమ్మకాలనీ-దర్గామిట్ట

నెల్లూరు

మా లక్ష్యం: ఆరోగ్యకరమైన వాతావరణం చదువు సంధ్యల పర్యవేక్షణ, వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక శిక్షణ అన్నిటికి మించి అత్యుత్తమ క్రమశిక్షణ అందరికి అందుబాటులో అన్నివసతులు. మీకువ్వయంగావచ్చి సంప్రదించండి లేదా పూర్తి వివరాలకు వ్రాయండి.

గమనిక: B. Sc., లేదా M. Sc., లో Maths. మరియు B. A. లేదా M. A., Geography Teachers కావలెను. జీతము వారి సామర్థ్యమునుబట్టి నిర్ణయించబడును. మీకు కోరిన స్కూళ్లలో సీట్లు మీపిల్లలకు ఇప్పించే బాధ్యత మాది.

# శ్రద్ధాంజలి

పూజనీయులు, ప్రేమాస్పదులు, వ్యాపారదక్షులు

## శ్రీ శానాతి రాధాకృష్ణయ్యగారు

( కోట రాధయ్య )

ఆరక్ కాంట్రాక్టర్ - కోట

13-5-85 తేది ఒంగోలువద్ద కారు ప్రమాదంలో స్వర్గస్తులైనారు.

వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు 25-5-85 శనివారం కోటగ్రామంలో స్వగృహమునజరుగును

కుమారులు: శానాతి చైతన్యకుమార్, అనిల్, సుధీర్

అల్లుడు - కుమార్తె: కంచి సూర్యప్రకాశ్ - సుధ.

(ప్రకాష్ ఎలక్ట్రానిక్స్ – నెల్లూరు)

బావమరది: సారంగం విజయభాస్కర్

# హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలుచేస్తూ హోం మంత్రికి ఫిర్యాదుచేయగా ఆయన డి. ఐ. జి. తో విచారణ జరిపించారని, డి. ఐ. జి. తన నివేదికలో మంత్రి వాదన తప్పని, ఎస్. పి. చెబుతున్న విషయాలు వాస్తవమైనవని పేర్కొన్నట్లుకూడా పత్రికలు తెలిపాయి.

ఈ వార్త పదవ తేది సాయంత్రం ఒక పత్రికలో మొదట ప్రచురించారు. అదిచూసినవెంటనే ముఖ్యమంత్రి మహబూబ్ నగర్‌జిల్లా అధికారులలో వివరాలు తెప్పించుకొని వాస్తవాన్ని బేరీజు వేసుకొని విజయవాడలో వున్న హోం మంత్రిని ఆదేరోజురాత్రి హైదరాబాద్‌కు రప్పించి శ్రీ మహేంద్రనాథ్‌పై చర్య తీసుకొనే ఏర్పాట్లకు తుదిరూపం ఇచ్చారు. మరునాటిరోజు ఉదయం 7 గంటలకు ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడతారని ఆరోజు రాత్రి 11 గంటలకు అధికారులు పత్రికల కార్యాలయాలకు ఫోన్ చేసి చెప్పారు. నిజానికి ఆ సమయంలో విలేకరులు ఎవరూ ఆఫీసుల్లో వుండరు. ఇళ్ళకు వెళ్ళిపోతారు. అయితే ఆరోజు రాత్రి 1-30 గంటలకు జరిగిన సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ వి. వి. నరసింహారెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన కొందరు విలేకరులకు మాత్రం పెళ్ళి తర్వాత ఈ విషయం తెలిసింది. ముఖ్యమంత్రి ప్రెస్ కాన్ఫరెన్స్ ఉందనే వార్త ఇంతరాత్రి రావడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది, మహేంద్రనాథ్‌కు మూడిందనే అనుకున్నారు. అయితే అందరిని ఆశ్చర్యపరుస్తూ ముఖ్యమంత్రి మరునాడు విజిలెన్సు కమిషనర్, ఉద్యోగుల సేవ కమిషనర్ ఏర్పాటు గురించి ప్రకటించారు. విషయం ఏమిటా అని ఆరాతీస్తే వెంటనే మంత్రిపై చర్య తీసుకుంటే పత్రికల్లో వచ్చిన వార్తలన్నీ నిజమేనని ప్రజలు భావిస్తారని, కొంతకాలం ఆగిన తర్వాత సమయం చూసుకొని రాజీనామా ఇవ్వాలని కొందరు మంత్రివర్గ సహచరులు, అధికారులు సలహా ఇచ్చినందువల్ల ముఖ్యమంత్రి మనసు మార్చుకున్నారని తెలిసింది.

ఈ సంఘటనపై శ్రీ మహేంద్రనాథ్ తానేపాపం ఎరుగనని ప్రకటనచేశారు. సంఘటన యథార్థాలను పరోక్షంగా అంగీకరిస్తూ తిరుపతయ్యమీద ఫిర్యాదు చేసిన శ్రీరాం అనిపేరి వరుడని ఆయన పేర్కొన్నారు. శ్రీరాం తప్పుడు ఫిర్యాదు చేసి తనను వేధిస్తున్నారని తిరుపతయ్య చెప్పగా ఎస్ పి. కి తాను చెప్పానని అంటూ తిరుపతయ్య తనను కలసిన తనిఖీచేసిన విషయంగాని సిబ్బందిని కొట్టిన విషయంగాని తనకెవరూ చెప్పలేదని మంత్రి పేర్కొన్నారు.

— —

## పొలం అమ్మబడును

అన్నయ్యగేటుకు తూర్పున ఫర్లాంగు దూరములోనున్న 12 ఎకరముల భూమి భావికోసహా అమ్మబడును. వివరాలకు :

కె. శివనారాయణరావు
C/o. M. V. చలపతిరావు
పొగతోట - నెల్లూరు.

మీసర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూప్రింట్‌లు, వగైరాలను మీరు ఇచ్చినవెంటనే మా
**ఆటో జెరాక్స్‌నందు**
నిమిషానికి 30 కాపీలు
తీసి ఇవ్వబడును
**ఆటో జెరాక్స్**
రాధాథియేటరు ఎదురు - నెల్లూరు
గ్రామ్సు: జెరాక్స్ ఫోన్: 3649

గూడూరు నరసింగరావుపేటలో పోస్టాఫీసుకు
**వసతి కావలెను**
గూడూరు పట్టణము నరసింగరావుపేటలో ప్రజలందరికి అందుబాటులో వుంటి అన్నివసతులుకల్గి సుమారు 2000 చదరపు అడుగుల విస్తీర్ణముగల భవనము పోస్టాఫీసుకు కావలెను.
వివరములకు:
సూపరింటెండెంట్
ఆఫ్ పోస్టాఫీసెస్
గూడూరు – ఫోన్: 304

**కర్ణ ఏజెన్సీస్**
H.O.16/1027 పొగతోట, B.O: 24/1886 రెడ్డాలమిట్ట
16/343 A ట్రంక్ రోడ్ (పబ్లిక్‌క్లబ్ ఎదురు)
నెల్లూరు ఫోన్: 4343
స్టాకిస్ట్:
**కోరమాండల్ సిమెంట్**
నిర్మాణానికి పటుత్వానికి
సాటిలేనిది

వ్యాపారులు, బ్యాంక్, ఎల్.ఐ.సి. ఇతర ఉద్యోగులకు
**మహదవకాశం**
నెల్లూరు పట్టణపరిధిలో శ్రీ ఇళా నగర గృహనిర్మాణ పథకం ఆవిర్భావాన్ని వీక్షించండి!
1) రెండుపడకల గదులతో విడివిగా 60 ఇళ్ళు
2) మూడంతస్తుల భవంతిలో రెండు పడక గదుల అపార్టుమెంట్లు 30
3) రెండు పడక గదులతోనే, కాటేజి తరహా ఇళ్ళు 40

ఈ అన్ని ఇళ్ళు నెల్లూరు సమాజపేటలో మైపాడు గేటు సమీపాన లే అవుట్ చేసిన ఎనిమిదిన్నర ఎకరాల స్థలంలో 'శ్రీ ఇళా నగ' తరహాలో నిర్మితమౌతున్నాయి.

: పథకం విశిష్ట లక్షణాలు :
1) అన్ని ఆదాయవర్గాల వారికి అందుబాటు
2) సులభ వాయిదాలపై రుణసౌకర్యం
3) వాస్తు శాస్త్ర రీత్యా వాస్యత కల్గిన కట్టడం
4) ఏడాది పొడుగునా నీటి సరఫరా
5) కల్మషంలేని చల్లటి గాలులతో కూడిన వాతావరణం
6) తక్కువ వ్యయంతో రాత్రీ పగలు రక్షణ, భద్రత సౌకర్యాలు: విశ్రాంతైన జీవితానికి హామీ
7) ఆహ్లాదకరమైన పరిసరాలు
8) వేకువ నుంచి రాత్రివరకు ప్రతి పదిహేను నిముషాలకు బస్సు సౌకర్యం
9) రైల్వేస్టేషన్, ఆత్మకూరు బస్టాండు నుంచి రెండు కిలోమీటర్లదూరం
10) విశిష్టమైన, విశాలమైన వ్యక్తిగత దారులు

మరుసటి పత్రికాప్రకటనలో మరిన్ని
వివరాలకు నిరీక్షించండి
వివరాలకు :
**చంద్రశేఖర రియల్ ఎస్టేట్**
5/470 శ్రీరంగరాజపురం, నెల్లూరు-524 003
ఫోన్లు : 3196, 3331. 4603, 3794
వాస్తు శిల్పి : శ్రీ జి. వివేకానందస్వామి
జి.డి. (ఆర్కి)



ఉత్తరక్రియలు
మే 21, 22 తేదులలో
నెల్లూరు కో-ఆపరేటివ్
బ్యాంక్ ఎదురుగా,
ట్రంకురోడ్డులోని
మా స్వగృహంలో
జరుగుతాయి.

## ●● అశ్రుతర్పణం

మా ఇంటి వెలుగు
మా అభివృద్ధికి మూలపురుషుడు
మా అందరికీ అభిమానపాత్రుడు

# గూడూరు రమణారెడ్డి

'85 మే 11 తేది నెల్లూరులో
పరమపదించారు. ఆయన ఆత్మకు
శాంతి కల్గాలని భగవంతుని ప్రార్థిస్తూ,
మా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

గూడూరు ఆదిశేషమ్మ (భార్య)
గూడూరు రాజగోపాలరెడ్డి (కుమారుడు)
గాలి శ్రీదేవి, ప్రభాకరరెడ్డి – గాలి రాజేశ్వరి, రఘునాథరెడ్డి
( కూతుళ్ళు - అల్లుళ్ళు )
శివలలిత, శివజ్యోతి, శివరంజని, శివకుమార్ (మనుమలు, మనుమరాళ్ళు)

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)